## ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకున్న వారిపై

# చర్యలు తీసుకోండి

- రు.100 కోట్ల రూపాయల విలువ చేసే, బౌరంపేట్ కమాన్ కృత్వ చెరువు వద్ద అక్రమ నిర్మాణాలకు ఎంఆర్ఓ సహకారమన్న ఆరోపణలు
- ఎమ్మార్వోపై జిల్లా కలెక్టర్‌కు బిజెపి నాయకుల ఫిర్యాదు

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** ఎన్ఓసి పొందిన నర్సింగ్ రావు పహనీలో లేకపోవడం ఆశ్చర్యం,?

బాచ్ పల్లిలో ఆకృతి కనేక్షన్ కు అనుమతి ఇచ్చిన హెచ్ ఎండిఏ సర్వే నెంబర్ 454,,4వందల గజాలు ప్రభుత్వం భూమిని ఆక్రమించుకుని ఆ ప్రోచ్ రోడ్డు గా చూపించడం పై హెచ్ ఎండిఎ సైట్ విజిట్ ఆఫిస్.సుదీర్ ప్రభుత్వం భూమిని అప్రోచ్ రోడ్డు కు చూపించడంపై అడిషనల్ కమీషనర్,బాచ్ పల్లి రెవెన్యూ అధికారులను కలిసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ బిజెపి నాయకులు కోలారు

అప్రోచ్ రోడ్ లేకుండా ఆకృతి కన్స్ట్రక్షన్ కు అనుమతిచ్చిన హెచ్ఎండిఏ

బాచుపల్లి మండలం సర్వేనెంబర్ 454 ప్రభుత్వ భూములో 400 గజాల స్థలం ఆక్రమించుకొని, అప్రోచ్ రోడ్డుగా చూపించుకొని ఆకృతి కన్స్ట్రక్షన్ హెచ్ఎండిఏ నుంచి అక్రమ అనుమతులు పొందడం పై ఫిర్యాదు చేయడమే కాకుండా, ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 454లో 1.34 ఎకరాల భూమికి ఫెన్సింగ్ వేసే రక్షించాలని, అదేవిధంగా హెచ్ఎండిఏ సైట్ విజిట్ ఆఫీసర్ సుధీర్ కుమార్ ఆకృతి కన్స్ట్రక్షన్ కి అప్రోచ్ రోడ్ లేకున్నా ప్రభుత్వ భూమిని అప్రోచ్ రోడ్డుగా చూపిస్తూ అనుమతులు ఇవ్వడం పై అడిషనల్ కమిషనర్ కు తెలియజేయడమే కాకుండా బాచుపల్లి రెవెన్యూ అధికారులు కూడా ప్రభుత్వ భూమి ఆక్రమణ పై ఆకృతి కన్స్ట్రక్షన్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరడం జరిగింది, ఒకవేళ అధికారులు చర్యలు తీసుకోకుంటే హైడ్రాకు అతి త్వరలోనే ఫిర్యాదు చేస్తామని ఆకుల సతీష్ మరియు పీసరి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.సర్వే నెంబరు ఒకటి, భూమి మరొక దగ్గర (166అ/9)ఎక్స్ సర్వీస్ మెన్ ప్రభుత్వ భూమి కేటాయింపు అంటూ సర్వేనెంబర్ 166/9 పేరుతో 4.13 ఎకరాల విలువగల ప్రభుత్వ భూమి బౌరంపేట పాత కమాన్ వద్ద అక్రమ రెవెన్యూ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఆక్రమించుకొని నిర్మాణ పనులు చేయడంపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఎన్ ఓ సి పొందిన నర్సింగరావు అనే వ్యక్తి పాహనీలో నందు ఎక్కడ కూడా లేకపోవడం అదేవిధంగా 166/9 సర్వే నెంబర్ క్రీక్ స్కూల్ వద్ద రావడం అదేవిధంగా ఈ సర్వే నెంబర్ ఇంతకుముందే వేరే వారికి కేటాయించడం సర్వేనెంబర్ క్రీక్ స్కూల్ వద్దా,ఇటీవల కాలంలో కిలోమీటర్ దాటి తత్వ చెరువు వద్ద దర్జాగా రెవెన్యూ స్కెచ్, సర్వే లేకుండా ఎలాంటి అనుమతులు లేకుండా కత్వ చెరువు వద్ద (166/1) ఆక్రమించుకొని గతంలో రెండు సార్లు కూల్చిన, నిర్మాణ పనులు చేయడం కాకుండా షెడ్డు నిర్మాణం చేయడం పై అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డికి ఫిర్యాదు చేయడం మే కాకుండా, నర్సింగరావు కేటాయించిన ఎక్స్ సర్వీస్ మెన్ కోట ఎన్ఓసి కాఫీ ఒరిజినల్ లేక నకిలీ దా అని పరిశీలించాలని,100 కోట్లా రూపాయల విలువ చేసే బౌరంపేట కమాన్ కత్వ చెరువు వద్ద ఆక్రమణ, అక్రమ నిర్మాణం పనులకు ఎమ్మార్వో సహకరించడంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.


తక్షణమే స్పందించిన అడిషనల్ కలెక్టర్ నిర్మాణ పనులు కూల్చివేయాలని ప్రభుత్వ భూమి బోర్డు పెట్టాలని అవసరం అయితే కోర్టుకి కౌంటర్ ఫైల్ చేయమని 166/9 ఎన్వోసీని పరిశీలించమని దుండిగల్ ఎమ్మార్వో అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, పీసరి కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అరుణ్ రావు, కుమార్ గౌడ్, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఎక్స్ సర్వీస్ మెన్ ప్రభుత్వ భూమి కేటాయింపు అంటూ సర్వేనెంబర్ 166/9 పేరుతో 4.13 ఎకరాల విలువగల ప్రభుత్వ భూమి బౌరంపేట పాత కమాన్ వద్ద అక్రమ మరియు రెవెన్యూ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఆక్రమించుకొని నిర్మాణ పనులు చేయడంపై ఫిర్యాదు చేయడం జరిగింది.

ఎన్ ఓ సి పొందిన ఇవి నర్సింగరావు అనే వ్యక్తి పాహనీలో నందు ఎక్కడ కూడా లేకపోవడం పాల్గొన్నారు.%ఔజూ%:11496/2024 హైకోర్టు తీర్పు నందు కూడా ఆర్డీవో కలెక్టర్ దీనిపైన పూర్తి స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకునే అవకాశం ఇచ్చిన ఎం దుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కాలేని పరిస్థితి ఏర్పడింది.








నవభూమి

నిజామాబాద్

అనుబంధం

13 సెప్టెంబర్,2024 శుక్రవారం పేజిలు:3

www.epaper.navabhoomi.in


## గాంధీ-కౌశిక్ రెడ్డి మధ్య

# మాటల యుద్ధం

- సవాళ్లు, ప్రతి సవాళ్లతో ఘర్షణ వాతావరణం
- ఇరువురు ఎమ్మెల్యేల నివాసాల వద్ద ఉద్రిక్తత
- పాడి ఇంటిపై ఆరెకపూడి అనుచరుల దాడి
- రాళ్లు, టమాటలు, కోడిగుడ్లు విసిరిన అనుచరులు
- ఇంటి అద్దాలు, పూల కుండీలు ధ్వంసం
- చెప్పులు, కుర్చీలు విసిరిన బీఆర్ఎస్ నాయకులు
- ఎమ్మెల్యే గాంధీ సహా 30 మంది నాయకులపై కేసు



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 12:** శాసనసభ ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ నియామకం కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల మధ్య చిచ్చు రేపింది. పీఏసీ చైర్మన్ గా నియామకమైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ బీఆర్ఎస్ పార్టీకి చెందిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిల సవాళ్లు ప్రతి సవాళ్లతో రాజకీయ వాతావరణం వేడెక్కి తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. గురువారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే గాంధీ ఇంటిపై గులాబీ జెండా ఎగరేస్తామని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రకటించడంతో వివాదం మొదలైంది. దానికి ప్రతి సవాల్ గా కౌశిక్ రెడ్డి బ్రోకర్ గాడు, బచ్చాగాడు, దుర్మార్గుడు, చిల్లరగాడు అంటూ తీవ్ర పదజాలంతో కౌశిక్ రెడ్డిపై ఎమ్మెల్యే గాంధీ విరుచుకుపడడంతో వివాదం తారాస్థాయికి చేరింది. 11 గంటలకు కౌశిక్ రెడ్డి నా ఇంటికి రాకుంటే నేనే ఆయన ఇంటికి వెళతానని ఎమ్మెల్యే గాంధీ ఛాలెంజ్ చేయడమే కాకుండా పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, తన అనుచరులతో కలిసి భారీ ర్యాలీగా కొండాపూర్ లోని రాజరాజేశ్వరీ నగర్ లో గల కొల్ల లగ్జారిస్ గేటెడ్ కమ్యూనిటీ వద్దకు చేరుకున్నారు. కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేష్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులతో సహా వంద మందికి పైగా అనుచరులతో కలిసి పోలీసులను తోసిపడేసి, గేట్లు బద్దలుకొట్టి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విల్లా వద్దకు చేరుకున్నారు. ఎమ్మెల్యే గాంధీ మద్దతుదారులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులపై కోడిగుడ్లు, టమాటాలు విసిరారు. పూల కుండీలు పగులగొట్టి ఇంటి అద్దాలు ధ్వంసం చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మద్దతుగా వచ్చిన వివేకానంద నగర్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ నాయకులు వాలా హరీష్ రావు, రవీందర్ యాదవ్, బాబు మోహన్ మల్లేష్, జనార్ధన్, రవీందర్ రెడ్డి, రోజా, పావని తదితరులు ఎదుర్కొనే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే గాంధీ అక్కడే బైఠాయించి కౌశిక్ రెడ్డి వచ్చేంతవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ ఎమ్మెల్యే



గాంధీ ఇక్కడే బైఠాయించడంతో మరింత ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతికి ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. పరిస్థితి చేయి దాటి పోతుందని గమనించిన గచ్చిబౌలి పోలీసులు ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి నార్సింగి పోలీసు స్టేషనుకు తరలించారు. ఎమ్మెల్యే గాంధీ, నలుగురు కార్పొరేటర్లు సహా మొత్తం 30 మందిపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి అనంతరం స్వంత పూచీకత్తుపై విడుదల చేశారు.

కాగా ఎమ్మెల్యే గాంధీ, ఆయన అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే హరీష్ రావు, పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, నేతలు సైబరాబాద్ కమీషనరేట్ ముందు ధర్నా చేయడంతో గందరగోళానికి దారితీసింది. కేసు నమోదు చేశామని పోలీసులు ఎఫ్ఐఆర్ కాపీ చూపించి వెళ్లిపోవాలని చెప్పిన అలాగే బైఠాయించారు. హత్యాయత్నం కేసు నమోదు చేసి ఎమ్మెల్యే గాంధీని అరెస్టు చేసిన తర్వాతనే ఇక్కడి నుండి వెళ్తామని భీష్మించడంతో బలవంతంగా రెండు పోలీసు వ్యాన్లలోకి ఎక్కించారు. అనంతరం అరెస్టు చేసిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులను పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు. అనంతరం గచ్చిబౌలిలోని మాదాపూర్ డిసిపి కార్యాలయానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేరుకుని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

# రాహుల్‌గాంధీ వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ ఆందోళన



**పెద్దపల్లిటౌన్, నవభూమి, సెప్టెంబర్ 12 :** ప్రధాని నరేంద్రమోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం కమాన్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టి రోడ్డుపై బైఠాయించారు. రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడానికి ప్రయత్నించిన శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఆందోళనలో నాయకులు శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు ఈర్ల శంకర్ ఎర్రోళ్ల శ్రీకాంత్ కోదాటి రమణారావు, వేల్పుల రాజన్న, కారంగుల శ్రీనివాస్ గుడ్ల సతీష్,వేలుంల రమేష్ శ్రీధర్, కుక్క వంశీక్రిష్ణ, గాదాసి సతీష్, పెర్క సాగర్, ఉమేష్, పూదరి హరీష్, చిటవేన సదయ్య, సంతోష్, కుక్క అంజి పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

## అదనపు కలెక్టర్ దాసరి వేణు



**ఆసిఫాబాద్ నవభూమి, సెప్టెంబర్ 12 :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకవిలువలు కలిగిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అదనపుకలెక్టర్ దాసరివేణు అన్నారు. గురువారం ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలోని గురకులపాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, పరిసరాలు, రిజిస్టర్లను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో విద్యార్థుల ఆరోగ్యపరిస్థితులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసర మైన చర్యలు చేపట్టాలని సూచించారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన సబ్ కలెక్టర్

**కాగజ్‌నగర్, నవభూమి, సెప్టెంబర్ 12 :** వినాయక నిమజ్జన కార్యక్రమానికి పూర్తి ఏర్పాట్లు చేయాలని అధి కారులకు సబ్‌కలెక్టర్ శ్రద్ధా శుక్లా సూచించారు. గురువారం కాగజ్‌నగర్ పెద్దవాగులో నిమజ్జనస్థ లాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ నిమజ్జనకార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నిమజ్జన ప్రాం తంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు చర్య లు తీసుకోవాలన్నారు. అనంతరం సర్‌సిల్క్ కాలనీలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను సందర్శించారు. జ్వరాలుప్రబలకుండా చూడాలన్నారు. వైద్యసిబ్బం ది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆమెవెంట మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎస్సై మహేందర్ తదితరులున్నారు.



# నూతన భవనాలకు మోక్షమెప్పుడో?

**చింతలమానేపల్లి, నవభూమి, సెప్టెంబర్ 12 :** ప్రజలకు పాలనాపరంగా సౌకర్యాలు మెరుగుపర్చేందుకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాతోపాటు చింతలమానేపల్లి, పెంచికలపేట, లింగాపూర్ మండలాలను ఏర్పాటు చేసింది. ఇందులో తహసీల్దార్, ఎంపీడీవో, ఇతర శాఖల కార్యాలయాలకు భవనాలు నిర్మించాల్సి ఉన్నా ఇప్పటివరకు వాటి నిర్మాణాలపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికీ ఆయామండలాల్లో శిథిల భవనాలు, అద్దె భవనాల్లోనే పనులు నిర్వహిస్తున్నారు. గదులు కూడా పూర్తిగా ఇరుకుగా ఉండడం, శిథిలావస్థలో ఉండడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో నన్న ఆందోళన అటు ఉద్యోగుల్లో, ఇటు ప్రజల్లో ఉంది. ఆయా మండలాలకు వచ్చిన ప్రతీసారి ప్రజాప్రతినిధులు, అధికారులు నూతన భవనాల కోసం కృషి చేస్తామని హామీ ఇస్తున్నప్పటికీ నెరవేర్చడం లేదు. నూతన భవనాల నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలందేలా చూడాలని ఆయా మండలాల ప్రజలు కోరుతున్నారు.

జిల్లాలో 3మండలాల ఏర్పాటు.. జిల్లాలో కొత్తగా మూడు మండలాలు ఏర్పాటుచేశారు. ఇందులో చింతల మానేపల్లి మండలంలో సుమారుగా 22వేల పైచిలుకు జనాభా ఉండగా, 19గ్రామపంచాయతీలున్నాయి. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం పాత ప్రభుత్వపాఠశాల భవనంలో నిర్వహిస్తున్నారు. అది కూడా పైఅంత స్థులో ఉండడంతో అక్కడికి వెళ్లేందుకు వృద్ధులు ప్రయాసపడుతున్నారు. అదే విధంగా ఎంపీడీవో కార్యాలయం ప్రభుత్వ పాఠశాలలోనే నిర్వహిస్తుండగా అది పూర్తిగా శిథిలావస్థలో ఉంది. ఆరు నెలల క్రితమే ఓ పక్క కార్యాలయం పెచ్చులూడింది. అలాగే వ్యవసాయ, విద్యాశాఖకు సంబంధించిన కార్యాల యాలు లేవు. పోలీస్‌స్టేషన్‌కు భవనం నూతనంగా నిర్మించడంతో ఇబ్బంది లేకుండా ఉంది. స్త్రీ సమాఖ్య భవనం ప్రభుత్వ పాఠశాలలోనే కొనసాగుతోంది. పూర్తి కార్యాలయాలు నిర్మించాలని ఇక్కడి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పెంచికలపేట మండలంలో.. పెంచికలపేట: నూతనంగా ఏర్పాటైన



పెంచికలపేట మండలంలో తహసీ ల్దార్ కార్యాలయం ఆరె సంక్షేమసంఘం భవనంలో కొనసాగుతోంది. ఎంపీడీవో కార్యాలయం ఎస్సీకమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతుండగా వ్యవసాయాధికా రులు రైతువేదికలో కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. అటవీశాఖ కార్యాల యం బీట్ ఆఫీసర్ వసతిగృహంలో కొనసాగుతోంది. పోలీసు స్టేషన్, ఎంఆర్సీ భవనం, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం భవనాలను నూతనంగా నిర్మించి ఇటీవలే ప్రారంభించారు. మండలఏర్పాటుకు పూర్వం నుంచే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువుల వైద్యశాలలు ఉన్నాయి.

లింగాపూర్ మండలంలో.. లింగాపూర్ మండలంలో తహసీల్దార్ కార్యాలయం పాత జడ్పీఎస్ఎస్ పాఠశాలలో, ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యాలయం కొనసాగుతున్నాయి. అటవీశాఖ కార్యాలయం వీఎస్ఎస్ కమ్యూనిటీహాల్‌లో, వ్యవసాయశాఖ రైతువేదికలో కొనసాగుతున్నాయి. ఎంఆర్సీ భవన నిర్మాణం పూర్తైనా ఇంకా ప్రారంభించలేదు. మండలం ఏర్పడడానికి ముందే పోలీసు స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి.

పూర్తి కార్యాలయాలు ఏర్పాటు చేయాలి- అగాది సుధాకర్, కర్జెల్లి

ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం మండలాలను ఏర్పాటు చేసినప్పటికీ పూర్తిస్థాయిలో కార్యాలయాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నూతనంగా ఏర్పాటు చేసిన మండలాల్లో పూర్తికార్యాలయాలు, అలాగే పూర్తిస్థాయిలో అధికారులను నియమిస్తే మండలాలు అభివృద్ధి చెందుతాయి.

# ప్రజలకు అందుబాటులో వైద్యసేవలు: కలెక్టర్

**ఆసిఫాబాద్, నవభూమి, సెప్టెంబర్ 12 :** సీజనల్‌వ్యాధులను నియంత్రించడంలో భాగంగా జిల్లాలోని అన్నిగ్రామా ల్లో ప్రత్యేకవైద్యశిబిరాల ద్వారా వైద్యసేవలు అందిస్తా మని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే ఒకప్రకటనలో తెలిపారు. ఈనెల 10నుంచి23వరకు గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలకు కార్యచరణ రూపొందించామన్నారు. ఈనెల 12వరకు జిల్లాలో 241వైద్యశిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆయాప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో తగిన మందులు అందుబాటులో ఉంచుకుని, అందించిన సేవలు, నిర్వహించిన పరీక్షలు ఇతరపూర్తి వివరాలతో నిర్ణీత ప్రొఫార్మాలో నివేదిక అందించాలని తెలిపారు. గిరి ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవల దిశగా చర్యలు జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో మెరు గైన వైద్యసేవలు అందించే దిశగా చర్య లు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి తుకా రాంభట్, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకుడు చెన్నకేశవతో కలిసి ప్రధానమంత్రి జన్‌మన్‌లో భాగంగా ఒప్పంద పద్ధతిన మొబైల్‌మెడికల్ యూనిట్ ద్వారా అయిదుగురు వైద్యులకు నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గిరిజనప్రాంతాల్లో ముఖ్యంగా పీవీటీజీలు నివస్తున్న గ్రామాల్లో మొబైల్ మెడికల్ యూనిట్ వాహనాల ద్వారా వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి కెరమెరి: సీజనల్‌వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. గురు వారం ఆయన మండలంలోని కోటారి గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల జ్వరాలు, మలే రియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో గ్రామాల్లో వైద్యశిబిరాలు



ఏర్పాటుచేసి చికిత్స అంది స్తున్నామన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ ఓటరు జాబితా గ్రామస్థుల ముందు చదివి సంబం ధిత గ్రామస్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో అంతర్గత సీసీరోడ్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పారిశుధ్య పనులను పరిశీలించి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీచేశారు. పనుల నిర్వహణ రిజిస్టర్, ఫాగింగ్ రిజిస్టర్‌లను పరిశీలించారు. అలాగే పాఠశాలను తనిఖీచేసి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు ప్రోత్సహిం చాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీపీవో భిక్షపతి గౌడ్, డీఎంహెచ్‌వో తుకారాం భట్, ఎంపీడీవో అంజద్ పాషా, తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు, నోడల్ అధికారి ప్రకాష్, ఏపీవో మల్లయ్య, కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

# పిల్లల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**ఆసిఫాబాద్, నవభూమి, సెప్టెంబర్ 12 :** జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, పిల్లల సంక్షేమంపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. గురువారం ఆసిఫా బాద్ మండలం ఎల్లారం, జన్కాపూర్‌లోని అంగన్ వాడీ కేంద్రాలను జిల్లాసంక్షేమశాఖాధికారి భాస్కర్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెనూప్రకారం పోషకవిలువలు కలి గిన ఆహారాన్ని అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అవసరమైన మరమ్మతు పనులు వేగంగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీ రింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా షెడ్యూల్డ్‌కులాల సంక్షేమశాఖాధికారి సజీవన్‌తోకలిసి జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాలసంక్షేమశాఖ వసతిగృహాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూప్రకారం ఆహారంఅందించాలని, వారి ఆరోగ్యస్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవే క్షిస్తూ అవసరమైన వైద్యసేవలు అందిం చాలని తెలిపారు. జిల్లాలో ప్రత్యేక వైద్యశిబిరాలు.. జిల్లావ్యాప్తంగా ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు అదనపుకలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. గురువారం జిల్లాలో ఏర్పాటు చేసిన పలు వైద్యశిబిరాలను పర్యవేక్షించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తిచెందకుండా సంబంధిత శాఖల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా చర్యలు తీసుకుంటామన్నారు. జ్వరలక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యసేవలు పొందాలని తెలిపారు.

## స్పాట్ అడ్మిషన్లలో అవకతవకలు : విద్యార్థుల తల్లిదండ్రులు



**సూర్యాపేట,నవభూమి, సెప్టెంబర్ 12 :** మండల పరిధిలోని ఇమాంపేట గురుకుల గురుకుల పాఠశాల స్పాట్ అడ్మిషన్లలో అవకతవకలు జరిగాయని విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం ఆందోళనకు దిగారు. దురాజ్‌పల్లి-నేరేడుచర్ల రహదారిపై గంట పాటు రాస్తారోకో చేశారు. ఇమాంపేట గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుంచి 9వతరగతి వరకు 99సీట్లు ఖాళీగా ఉంటే, ఉదయం రెండు సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయని, మధ్యాహ్నం 45 సీట్లు ఖాళీగా ఉన్నాయని గంట గంటకు మాట మారుస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తల్లిదం డ్రులు అగ్రహం వ్యక్తం చేశారు. 99 సీట్లకు 3వేల మందిని ఎందుకు పిలిచారో చెప్పాలని డిమాండ్ చేశారు. అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిం చే అధికారులు మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేల లెటర్ ప్యాడ్లు ఉంటేనే కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. పైరవీలు ఉంటేనే అడ్మిషన్లు దొరుకుతాయని, లేకుంటే ఉండవని ఆందోళన వ్యక్తం చేశారు. రాస్తారోకోతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడంతో పోలీసులు అక్కడి చేరుకుని నచ్చజెప్పి ఆందోళన విరమింపజేయించారు.

## ఇంటిగ్రేటెడ్ భవనాన్ని ఉపయోగంలోకి తేవాలి

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి టౌన్, నవభూమి, సెప్టెంబర్ 12 :** రూ.కోట్లు వెచ్చించి వనపర్తిలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ భవన సముదాయాన్ని వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలని వ నపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఇంటి గ్రేటెడ్ భవన సముదాయాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సొంత భవనాలు లేక జిల్లాలో అనేక విద్యాలయాలు అద్దె భవనాల్లో కొనసా గుతున్నాయని, వాటి కోసం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. అలాం టిది కోట్ల రూపాయలతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ భవనాన్ని నిరుపయోగంగా ఉం చడం సరైంది కాదన్నారు. వీలైనంత త్వరగా ఇంటిగ్రేటెడ్ భవనాన్ని, టౌన్‌హాల్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, వైస్‌చైర్మన్ రామకృష్ణరెడ్డి, మునిసిపల్ చైర్మన్‌మహేష్, కౌన్సి లర్ నక్క రాములు, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ సూరి, లతీఫ్, నాయకులు గంధం శర వంద, శ్రీహరి రాజు, సత్యశీలరెడ్డి పాల్గొన్నారు. చదువుకుంటేనే ప్రపంచంతో పోటీ, చదువుతోనే మనం ప్రపంచంతో పోటీ పడి ఉన్నత శిఖరాలకు ఎదుగుతామని ఎమ్మెల్యే అన్నారు. గురువారం మండలంలోని బుద్దారంలో ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. వి ద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, అప్పుడే ఉన్నతస్థాయికి ఎదుగు తామని చెప్పారు. చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. అనం తరం పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న గదులను పరిశీలించారు. సమస్యను కలెక్ట ర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్య క్ర మంలో ఉమ్మడి మండల ఇన్‌చార్జ్ సత్యశిలారెడ్డి, ఎమ్మార్వో తిలక్‌కుమార్‌రెడ్డి, గ్రామస్తులు అచ్యుతరామారావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

**ఏన్కూరు, నవభూమి, సెప్టెంబర్ 12 :** ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని శ్రీరామగిరి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ బాదావత్ రవి తెలిపిన వివరాలు ప్రకారం శ్రీ రామగిరి గ్రామానికి చెందిన దుగ్గినేని రామారావు బుధవారం సాయంత్రం సమయంలో తన పత్తి చేను మరియు వరి పొలం కు నీళ్లు పెట్టేందుకు కరెంట్ మోటర్ వద్దకు వెళ్ళగా ప్రమాదవశాత్తు కరెంట్ వైరు కాలుకి తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య దుర్గమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రవి కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

# తెలంగాణ సాయుధ పోరాటం గొప్పది

**తుంగతుర్తి, నవభూమి, సెప్టెంబర్ 12 :** రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర గొప్పదని, భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం తమ ప్రాణాలు అర్పించి పోరాటం కొనసాగించారని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న శౌర్యయాత్ర గురువారం కొత్తగూడెం గ్రామానికి చేరుకుంది. భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా ఈ ప్రాంతంలో 10లక్షల భూములను పేదవారికి పంచినట్లు గుర్తుచేశారు. నాలుగు వేల మంది అమరవీరుల బలిదానంతో మూడు వేల గ్రామాలు స్వరాజ్యాన్ని సాధించాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, బుర్ర శ్రీనివాస్, పులుసు సత్యం, నాయకులు తాటి విజయమ్మ, సుదర్శన్, ముత్తయ్య, మల్లయ్య, పాపయ్య, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్, నరసింహ పాల్గొన్నారు. నూతన్‌కల్: పేదల కోసం పోరాడి అమరులైన నాయకుల ఆశయ సాదనకు కృషిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి కోరారు. మండలంలోని చిల్పకుంట్లలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, కందాళ శంకర్‌రెడ్డి, పులుసు సత్యం, బొజ్జ శ్రీని వాస్, తొట్ల లింగయ్య, కూసు సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, తిరుమలేష్ ఉన్నారు.

కోదాడ రూరల్: కమ్యూనిస్టుల పోరాట ఫలితమే తెలంగాణ విముక్తి అని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ 76వ వార్షికోత్సవాల సందర్భంగా గురువారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కొన్ని పార్టీలు చరిత్రను వక్రీకరించి వారికి అనుకూలంగా మార్చుకున్నాయన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ విముక్త పోరాటమే నిజమైన పోరాటమన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్ పాల్గొన్నారు.

సూర్యాపేటటౌన్: ఈ నెల 13వతేదీ నుంచి 17వ తేదీ వరకు విద్రోహ దినంగా నిర్వహించాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి



డేవిడ్‌కుమార్ అన్నారు. జిల్లాకేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. నిజాం ప్రభు భూస్వాముల, జాగీర్‌దారుల, దేశ్‌ముఖ్‌లు నిరంకుశ పాలన సాగిస్తున్న సమయంలో కమ్యునిస్టుల నాయకత్వంలో ప్రజాపోరాటాలు చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, పోలెబోయిన కిరణ్, నర్సింహారావు, అశోక్‌రెడ్డి, బండి రవి, నర్సిరెడ్డి, వినోద్‌రెడ్డి, శ్రీధర్, లింగయ్య, రామనర్సయ్య పాల్గొన్నారు.

చిలుకూరు: తెలంగాణ అమరవీరుల ఆశయ సాధనకు కృషిచేయాలని సీపీఐ సీనియర్ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు దొడ్డా నారాయణరావు అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో బేతవోలు, చిలుకూరు, నారాయణపురం, జెర్రిపోతులగూడెం గ్రామాల్లో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్థూపాలను ఆవిష్కరించి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు, ఉస్తెల సృజన, మండవ వెంకటేశ్వర్లు, బద్దం కృష్ణారెడ్డి, కొండా కోటయ్య, చేపూరి కొండలు, మల్లేశ్వరి, రెమిడాల రాజు, సాహెబ్ అలీ పాల్గొన్నారు.

తుంగతుర్తి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌పై న్యాయవిచారణ జరిపించాలని సీపీయూఎస్ఐ దళిత బహుజన శ్రామిక విముక్తి రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విప్లవ ద్రోహి ఇచ్చిన సమాచారంతో దళం సేదతీరుతున్న సమయంలో ఏకపక్షంగా కాల్పులు జరిపి ఎన్‌కౌంటర్ అని కట్టుకథ అల్లుతున్నారని, హైకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కోరారు.

# ఏచూరితో ఎనలేని బంధం

**రంగారెడ్డిజిల్లా నవభూమి, సెప్టెంబర్ 12 :** సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం ఉమ్మడి జిల్లా వాసులను విషాదంలో నింపింది. కొన్ని దశాబ్దాలుగా ఏచూరికి ఉమ్మడి జిల్లాతో అనుబంధం ఉంది. ఇక్కడ జరిగిన అనేక భూపోరాటాలు, ఉద్యమాలు, సమావేశాల్లో పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం, మియాపూర్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఈసీఐఎల్, హయత్‌నగర్, మంచాలలో జరిగిన అనేక భూపోరాటాల్లో ఆయన స్వయంగా పాల్గొన్నారు. అంతేకాక 2022లో తుర్కయాంజల్‌లో జరిగిన సీపీఎం రాష్ట్ర మహాసభలకు విచ్చేశారు. అలాగే తమ్మినేని వీరభద్రం నిర్వహించిన సామాజిక పాదయాత్రలో పాల్గొనేందుకు ఆయన ఇబ్రహీంపట్నం వచ్చారు.

కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డితో సన్నిహితంగా..

ఉమ్మడి జిల్లాలోని అనేక మంది నేతలతో ఆయనకు మంచి సంబంధాలు ఉండేవి. ముఖ్యంగా మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డితో విద్యార్థి దశ నుంచే అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దీంతో జైపాల్‌రెడ్డి మరణానంతరం మాడ్గులలో జరిగిన జైపాల్‌రెడ్డి విగ్రహావిష్కరణకు ఆయన కుటుంబీకులు సీతారాం ఏచూరిని ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. అలాగే మాజీ ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములతో పాటు తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నర్సింహారావుతో కూడా మంచి సంబంధాలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో నర్సింహారావు సీపీఎం జిల్లా కార్యదర్శిగా పనిచేసిన సమయంలో ఇక్కడ జరిగిన అనేక భూపోరాటాలు, సభలు, సమావేశాలకు సీతారాం ఏచూరి హాజరయ్యారు. ఆయన మరణం వామపక్షాలకే కాకుండా దేశరాకీయాలకు తీరని లోటని డీజీ నర్సింహారావు పేర్కొన్నారు. అలాగే సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శోభన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన స్ఫూర్తితోనే తాను ఎస్ఎఫ్ఐలో చేరి ఉమ్మడి జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడిగా ఏడు సంవత్సరాలు పనిచేసినట్లు తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన రెండు సెమినార్లకు ఆయన్ని ముఖ్య అతిథిగా ఆహ్వానించామని చెప్పారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు.

# బసతో బాగు పడేనా! గురుకులాలు, వసతి

**వికారాబాద్, నవభూమి, సెప్టెంబర్ 12 ::** విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను కొనసాగిస్తోంది. ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు వసతి కల్పించడంతో పాటు పౌష్టికాహారం అందించేందుకు నియోజకవర్గాలు, మండలాల్లో ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు నిర్వహిస్తోంది. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా, క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. పౌష్టికాహారానికి నోచుకోలేక... వసతుల లేమితో విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలో పరిశుభ్రత కొరవడి విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారు. ఇటీవల వికారాబాద్ జిల్లాలో గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వాంతులు, కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రి పాలైన విషయం తెలిసిందే. ఇలాంటి సంఘటనల నేపథ్యంలో గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో పకడ్బందీగా పర్యవేక్షణ కొనసాగించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లా కలెక్టర్ నెలలో కనీసం ఒకరోజు రాత్రి తమ పరిధిలోని ఏదైనా గురుకుల పాఠశాల, లేదా వసతి గృహంలో బస చేసి అక్కడి పరిస్థితులు అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాలు జారీ చేశారు. రాత్రి బస చేసే సమయంలో కలెక్టర్ పరిశీలించిన అంశాలు, జారీ చేసిన ఆదేశాలు తదితర అంశాలను డైరీలో నమోదు చేయాలని ఆమె తన ఆదేశాల్లో స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ ....

జిల్లాలో వివిధ సాంఘిక సంక్షేమ, గిరిజన, మైనార్టీ, మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల, ఆశ్రమపాఠశాలలు, కళాశాలలు, వివిధ సంక్షేమ వసతి గృహాలు కొనసాగుతున్నాయి. వివిధ సంక్షేమ వసతిగృహాలు 70ఉండగా, 7ఆశ్రమ పాఠశాలలున్నాయి. తెలంగాణ గురుకుల, సాంఘిక సంక్షేమ, గిరిజన, మైనార్టీ, మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు, కళాశాలలు 24 వరకు ఉన్నాయి. ఇటీవల వికారాబాద్ జిల్లాలోని సాంఘిక సంక్షేమ బాలుర, బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వాంతులు, కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రి పాలైన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కలెక్టర్ ప్రతీక్‌జైన్ తదితరులతో కలిసి అనంతగిరిపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో అధికారుల పర్యవేక్షణ కొరవడడం వల్ల ఇలాంటి ఇబ్బందులు ఉత్పన్నమవుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు